GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న, స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.
విలేకరులు కావలెను.
Regd. No. 100/20
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365

సంపుటి : 6 | సంచిక : 352 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం : ఆగస్టు-14-2024 | పేజీలు : 3

కాంగ్రెస్‌లో పదవుల పందేరం చ(ర) ర్చ

మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవులలో బెర్తు ఎవరికి?

టీ మీడియా, ఆగస్టు 13,హైదరాబాద్ బ్యూరో:
తెలంగాణలో అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీలో ఫుల్ జోష్ నింపింది. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీతోపాటు పార్టీ పోస్టుల కోసం నేతలు ఎదురుచూస్తున్నారు. ఆశల పల్లకిలో విహరిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల ముందే ఈ ప్రక్రియ పూర్తి అవుతుందని నేతలు అశించారు. అయితే సామాజిక సమీకరణలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదా పడింది. ఇంతలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటనకు వెళ్లడంతో మరింత గ్యాప్ వచ్చింది. ఇక తాజాగా మరోసారి పదవుల పందారంపై కాంగ్రెస్ పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మంత్రి వర్గ విస్తరణలో బెర్తు దక్కేదెవరికి? మరికొద్ది రోజుల్లో సీట్ న్యూస్ అందుకునేదెవరు? 6 బెర్తుల్లో ఒకటైనా దక్కకపోతుందా అనే ఆలోచనతో లాబీయింగ్ చేసుకుంటున్న ఆశావహులెవరో ....

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఆషాఢం ముగిసి%ౌ%శ్రావణ మాసం నడుస్తోంది. ఉందిలే మంత్రీ కాలం ముందుముందునా అని పాడుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే పదవుల పంపకం ఉంటుందని అందరూ భావించారు. అయితే పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా, దక్షిణ కొరియాల పర్యటనకు వెళ్లడంతో పదవులు ఆశిస్తున్న నేతలు వేచి చూస్తున్నారు. విదేశీ పర్యటన ముగించుకుని సీఎం రేవంత్ రెడ్డి, బుధవారం (ఆగస్ట్ 14) హైదరాబాద్ రానున్నారు. మరుసటి రోజు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. 13 రోజులపాటు విదేశాల్లో పర్యటించిన సీఎం రేవంత్, ఆగస్ట్ 16వ తేదీ నుంచి పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించనున్నారు. ఆ తర్వాత పదవుల పంపకంపై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇక సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. నెల రోజుల క్రితమే సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లడం, కాంగ్రెస్ సీనియర్లు కూడా హస్తినకు వెళ్లడంతో.. మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అప్పట్లో బాగా ప్రచారం జరిగింది. అయితే కూడికలు తీసివేతలు ఓ కొలిక్కి రాలేదో ఏమో గానీ..! ఆషాఢం ఆశలకు ఫుల్ స్టాప్ పడింది. శ్రావణంలో మంత్రి వర్గం విస్తరణ చేద్దాం, అప్పుడే చూద్దాం అని అధిష్టానం చెప్పడంతో ఈ ఆశలకు టెంపరరీగా కామా పడింది. ఇంతలో రేవంత్ ఫారిన్ టూర్‌తో కొంత జాప్యం జరిగింది. అయితే, నాలుగు మంత్రి పదవులు మాత్రమే ఇప్పుడు భర్తీ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.అయితే ఇప్పుడు శ్రావణ మాసం ముంచుకొస్తున్న శుభ ముహూర్తాన ఆశావహుల్లో మళ్లీ కదలిక మొదలైంది. మంత్రివర్గ బెర్తులపై కర్చీఫులు వేయడం మొదలైంది. మొన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, తుంగతుర్తి ఎమ్మెల్యే శామ్యూల్, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు%ౌ% సీఎం రేవంత్ రెడ్డిని ఇదివరకే కలిశారు. తమ సామాజిక వర్గాన్ని కూడా దృష్టిలో పెట్టుకోండి అంటూ సీఎం దృష్టిలో పడ్డారు.ఇక లేటెస్టుగా ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఎంట్రీ ఇచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 34 అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ తరఫున గెలిచింది తాను ఒక్కడినే కాబట్టి, మంత్రివర్గం విస్తరణలో తనకు అవకాశం వస్తుందంటున్నారు ఆయన. మూడు సార్లు గెలిచిన సీనియర్ కావడంతో, తనకు అవకాశం ఉంటుందని ఆయన బోలెడు ఆశలు పెట్టుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా తనకు ఛాన్స్ ఉంటుందని నమ్ముతున్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.. ఎస్టీ కోటాలో కర్చీఫ్ వేసుకుని కూర్చున్నారు. ఆశావహుల జాబితాలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనకు గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా ఉంది. చెన్నూరు ఎమ్మెల్యే, మాల సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత గడ్డం వివేక్ కూడా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన గతంలో ఎంపీగా కూడా పనిచేశారు.మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పేరు కూడా గట్టిగానే వినిపిస్తోంది. ముదిరాజ్ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ స్వయంగా ప్రకటించడం.. శ్రీహరికి కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు పేరు కూడా ఆశావహుల జాబితాలో ఉంది. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కూడా తన వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అయితే 6 బెర్తులు ఖాళీగా ఉన్నా.. ప్రస్తుతం నలుగురిని కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకుంటారని, మైనారిటీ కోటాను తర్వాత భర్తీ చేస్తారని చెబుతున్నారు.పీసీసీ అధ్యక్ష పదవి కోసం పలువురు సీనియర్ నాయకులు పోటీ పడుతున్నారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఎంపీ బలరాం నాయక్, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ ఎంపీ మధుయాష్కీ, ఎమ్మెల్సీ మహేశ్? కుమార్ గౌడ్‌లు.. పదవి ఆశిస్తున్న వారిలో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇలా పలువురు ఆశావహులు%ౌ%శ్రావణ పల్లకీలో విహరిస్తున్నారు.

బిర్యాని అంటే ఆశ పడ్డారు

- ఇప్పుడు పస్తులుంటున్నార
- చంద్రబాబుపై జగన్ విమర్శలు

టీ మీడియా, ఆగస్టు 13, అమరావతి:
ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఆశ చూపారని, కానీ చివరకు మోసం చేస్తున్నారని విమర్శించారు వైసిపి అధినేత , మాజీ ముఖ్యమంత్రి జగన్ . రాష్ట్రం ఎంతో ఆర్థిక సంక్షోభం ఉన్నా అప్పట్లో తన ప్రభుత్వం సాకులు చూపలేదని, మాట తప్పకుండా మేనిఫెస్టోని అమలు చేశామని పేర్కొన్నారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకి కట్టుబడి పనిచేశామన్నారు.మాడుగుల నియోజకవర్గ ఎంపీటీసీలు, జడ్పీటీసీలతో నేడు తాడేపల్లి తన నివాసంలో జగన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ , ఎన్నికలు వచ్చేసరికి ఈ మంచే శ్రీరామ రక్ష అని నమ్మామని అన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలు ప్రజల ఆగ్రహానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. తాను పలావు ఇచ్చానని.. బాగానే చూసుకున్నాననని ప్రజలు అంటున్నారన్నారని పేర్కొన్నారు.బిర్యానీ పెడతానన్న చంద్రబాబు మాటలు నమ్మిన ప్రజలు ప్రజలు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. తాను ఉండి ఉంటే.. రైతు భరోసా అందేదన్నారు. స్కూళ్లకు వెళ్తున్న ప్రతి పిల్లాడి తల్లులకు అమ్మ ఒడి అందేదన్నారు. సున్నా వడ్డీ కూడా వచ్చి ఉండేదన్నారు. విద్యాదీవెన కింద ఫీజురియింబర్స్‌మెంట్, వసతి దీవెన వచ్చేదన్నారు. మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా వచ్చి ఉండేదన్నారు. ఇంటికే వచ్చి పథకాలు అందించే పరిస్థితి పోయిందన్నారు. జన్మభూమి కమిటీల చుట్టూ, తెలుగుదేశం నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని జగన్ పేర్కొన్నారు.

చంద్రబాబు ఇప్పుడు మోసం చేస్తున్నారని.. ఈ ప్రభుత్వం ప్రతి అడుగులో కూడా మోసం కనిపిస్తోందన్నారు.ఆరోగ్య శ్రీ కింద ఒక్క పైసా ఇవ్వడం లేదని, ఇప్పటికే రూ.1600 కోట్ల బకాయిలు ఉన్నాయని జగన్ పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్ కూడా పూర్తిగా దిగజారిపోయిందన్నారు. ప్రస్తుతం రెడ్ బుక్ పాలన నడుస్తోందన్నారు. కక్షలు తీర్చుకునేవారిని పోత్సహించేలా చంద్రబాబు తీరు ఉందన్నారు. ఈ మోసాలను చూస్తున్న ప్రజల్లో ఆగ్రహం మొదలవుతోందన్నారు. మళ్లీ మన పార్టీ ఘన విజయాన్ని సాధిస్తుందని జగన్ అన్నారు.

హరీష్ రావు కామెంట్స్

కంటతడి పెట్టుకున్న మంత్రి తుమ్మల

ప్రచారం కోసం బటన్‌లు నొక్కే వ్యక్తిని కాదు

టీ మీడియా, ఆగస్టు 13 ఖమ్మం : సీతారామ ప్రాజెక్టు విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల ఆవేదన వ్యక్తం చేశారు. ఒకానొక దశలో కంటతడి పెట్టుకున్నారు. ప్రచారం కోసం బటన్‌లు నొక్కే వ్యక్తిని తాను కాదని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణంలో పాల్గొన్నానని అన్నారు. మంగళవారం నా ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.వాస్తవాలను ప్రజలకు చెప్పాలనే ఈ ప్రెస్‌మీట్ పెట్టినట్లు మంత్రి తుమ్మల అన్నారు. తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో తన ఆవేదనను చెప్పదలచుకున్నానని అన్నారు. 'భద్రాద్రి శ్రీ రామచంద్రుని దయవల్ల.. ఎన్టీఆర్ ఆశీర్వాదంతో వేల టీఏంసీల నీరు వృథాగా సముద్రం పాలవుతుంటే.. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయాలనేది నా సంకల్పం. నాడు ఉమ్మడి రాష్ట్రంలో బడ్జెట్ ఇబ్బందులు వల్ల దుమ్ముగూడెం కాకుండా దేవాదుల ప్రాజెక్టు చేపట్టాం. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నాడే విజ్ఞప్తి చేశాను. పోలవరం బ్యాక్ వాటర్ ఆధారంగా దుమ్ముగూడెం ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ ప్రాజెక్ట్ చేపట్టాలని కోరాను. వైఎస్ అకాల మరణం తరువాత ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ పూర్తవ్వలేదు.'తెలంగాణ ఉద్యమ ఫలితంగా టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. ప్రాజెక్ట్ కోసమే కేసీఆర్ పిలుపు మేరకు టీఆర్ఎస్‌లో చేరాను. కేసీఆర్ రెండవ సారి అధికారంలోకి వచ్చాక కేవలం పంప్ హౌస్‌లు మాత్రమే నిర్మాణం చేశారు. రోళ్ళపాడు బయ్యారం అలైన్‌మెంట్ మార్చారు. బీజీ కొత్తూరు, పూసు గూడెం, కమలాపురం పంప్ హౌస్‌లు పూర్తి చేయడానికి వాగులు వంకలు వద్ద బ్రిడ్జి నిర్మాణాలు చేయలేదు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు కాంగ్రెస్‌లో చేరాను. సీఎం రేవంత్ భద్రాచలం పర్యటనలో సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి ప్రతిపాదన చేశాను. జూలూరు పాడు టన్నెల్ పనులు మొదలవ్వ లేదు. యాతాల కుంట టన్నెల్ పూర్తి చేయలేదు కాబట్టి వైరా లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టాం. డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ లేకుండా పంప్ హౌస్‌లు నిరర్థకంగా మారకుండా వైరా లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టాం. కృష్ణా జలాలు సకాలంలో రాకపోయినా వైరా లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలతో వానాకాలం సాగు నీరు అందుతుంది. వైరా లింక్ కెనాల్ రెండు

నెలల లోనే 16 స్లుక్లర్ లు నిర్మాణం '

'టన్నెల్స్ నిర్మాణం పూర్తి అయ్యే వరకు పంప్ హౌస్ మోటార్లు పాడయ్యే అవకాశం ఉంది. దాంతో రూ. 8 వేల కోట్లతో చేసిన పనులు నష్టపోకుండా ట్రయల్ రన్ నిర్వహించాం. వైరా లింక్ కెనాల్ మధ్యలో గుజరాత్ గ్యాస్ పైప్ లైన్ వద్ద నిర్మాణాలకు వేగవంతంగా అనుమతులు తెచ్చాం. జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తేనే పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి నీళ్ళు వస్తాయి. భగవంతుడు ఇచ్చిన అవకాశంతో వెంసూరుకు తమ్మిలేరుకు, ఎన్టీఆర్ కెనాల్‌తో సాగునీళ్లు అందిస్తున్నారు. అత్యంత కరువు పీడిత ప్రాంతాల్లో 32 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు నేనే చేశాను. పాలేరు కరువుకు శాశ్వత పరిష్కారంగా భక్త రామదాసు లిఫ్ట్ ప్రాజెక్ట్ నిర్మాణం చేశా. నేను నిర్మాణం చేసిన సాగు నీటి ప్రాజెక్టులపై రైతాంగం సంతోషంగా ఉన్నారు.' అని మంత్రి చెప్పుకొచ్చారు.

హరీష్ వ్యాఖ్యలు బాధ పెట్టాయి

మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు తనను బాధ పెట్టాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తాను ప్రచారం కోసం బటన్ నొక్కే పనులు చేయలేదన్నారు. తాను ప్రేక్షకుడిగా మాత్రమే నిలబడ్డానని అన్నారు. తాను క్రెడిట్ కోసం పాకులాడే మనిషిని కాదన్నారు. తనకు ఎకరం పొలం కూడా ఈ ప్రాజెక్టు కింద లేదని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు.

గురుకుల పాఠశాలను భట్టి, పొన్నం సందర్శన

విద్యార్థుల మృతిపై ఆరా తీసిన తల్లిదండ్రులతో సమావేశం

టీ మీడియా,ఆగస్ట్ 13,జగిత్యాల:
మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. విద్యార్థులు గణాధిత్య, అనిరుధ్ మృతికి గల కారణాలను తోటి విద్యార్థులను అడిగి వారు తెలుసుకున్నారు. అలాగే అస్వస్థతకు గురైన నలుగురు చిన్నారుల పరిస్థితిపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆందోళనలకు గురవుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్‌ను చూసి మృతిచెందిన చిన్నారుల తల్లిదండ్రులు బోరున విలపించారు. కంటతడి పెట్టుకున్న వారిని డిప్యూటీ సీఎం ఓదార్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తమ పిల్లల పరిస్థితి ఏంటని మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు అడగ్గా.. విచారణ చేపట్టి ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇద్దరు విద్యార్థుల మృతి, నలుగురి అస్వస్థతపై ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల విద్యార్థుల ఆరోగ్యాన్ని చెక్ చేయిస్తున్నారా లేదా అంటూ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్‌ని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలో వసతులు,

సిబ్బంది, డ్యూటీ నర్స్ సంబంధిత అంశాలపై ఆరా తీశారు. చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారిని కంటికి రెప్పలా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎటువంటి ఆశ్రద్ధ చూపించవద్దని హెచ్చరించారు. చిన్నారుల మృతి బాధాకరమని వారి కుటంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.అయితే మరోవైపు పెద్దాపూర్ గురకుల పాఠశాలలో మంత్రుల పర్యటన సందర్భంగా పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు. కొందరు పేరెంట్స్‌ని సమావేశానికి అనుమతించకుండా పోలీసులు బయటే ఆపేశారని ఆగ్రహించారు. డిప్యూటీ సీఎంను కలిసే అవకాశం తమకు ఇవ్వలేదంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తమ పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారని, కొందరు చనిపోతున్నారని అయినా తమ గోడును మంత్రులకు చెప్పనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "మీ పిల్లలు ఇక్కడ చదవడం లేదు.. చనిపోవడం లేదు కదా" అంటూ పోలీసులపై తల్లిదండ్రులు ప్రశ్నించారు. మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ చొరవతో పేరెంట్స్, మీడియాను పోలీసులు సమావేశ మందిరంలోకి అనుమతించారు. దీంతో గొడవ సద్దుమణిగింది..

మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంట్లో ఏసీబీ సోదాలు

- కీలక పత్రాలు స్వాధీనం

టీ మీడియా, ఆగస్టు 13,ఇబ్రహీంపట్నం:
మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసంలో ఏసీబీ తనిఖీలు కొనసాగుతున్నాయి. 15 మంది ఏసీబీ అధికారుల బృందం మంగళవారం(ఆగస్ట్ 13) ఉదయం ఆయన ఇంటికి చేరుకుని సోదాలు చేపట్టారు. అగ్రి గోల్డ్ భూముల వ్యవహారంపై ఏసీబీ అధికారులు తనిఖీ చేస్తున్నట్లు సమాచారం.అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలోనే జోగి రమేష్‌పై ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. భూముల రిజిస్ట్రేషన్లలో అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఇందుకు సంబంధించిన రికార్డులు, డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. జోగు రమేశ్ ఇంటిని పూర్తిగా కంట్రోల్‌లోకి తీసుకున్న ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు.

గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంపై దాడి కేసుతోపాటు అగ్రిగోల్డ్ భూవివాదం విషయంలోనూ జోగి రమేష్‌పై కేసులు ఉన్నాయి. భూ వివాదంపై గత నెలలోనే డీజీపీ విచారణకు ఆదేశించారు. డీజీపీ ఆదేశాలతోనే అధికారులు రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది. జోగి రమేష్ ఓవైపు చంద్రబాబు ఇంటిపై దాడి కేసు లో నిందుతునిగా ఉన్నారు.అగ్రిగోల్డ్ భూముల కొనుగోళ్లలో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అగ్రిగోల్డ్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని జోగి రమేష్‌పై ఫిర్యాదు వచ్చాయి. ఈ కేసు నిందితుల్లో జోగి రమేష్ కుటుంబసభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. ఏ1, ఏ2గా ఉన్న జోగి రమేష్ కుటుంబసభ్యులు ఉన్నారు. జోగి రమేష్ కుటుంబసభ్యులతోపాటు మొత్తం 9మందిపై సీఐడీ కేసులు నమోదు చేసింది. విజయవాడ రూరల్ అంబాపురంలో సర్వే నెంబర్లు మార్చేసి, అగ్రిగోల్డ్ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో ఇప్పటికే పలువురు అధికారులు సస్పెన్షన్ వేటుకు గురయ్యారు.

గోల్కొండలో సీఎం..ఖమ్మంలో డిప్యూటీ సీఎం

- తెలంగాణలో పంద్రాగస్టు వేడుకలు

టీ మీడియా, ఆగస్టు 13,హైదరాబాద్:

తెలంగాణలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా గోల్కొండ కోటపై సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. ఇక జిల్లా కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ల చైర్మన్లు జాతీయ జెండాలను ఎగురవేయనున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

జిల్లా కేంద్రాల్లో జాతీయ ఎగురవేసేది వీరే..

1. ఆదిలాబాద్ %-% మహ్మద్ అలీ షబ్బీర్, ప్రభుత్వ సలహాదారు2. భద్రాద్రి కొత్తగూడెం %-% మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు3. హనుమకొండ %-% మంత్రి కొండా సురేఖ4. జగిత్యాల %-% ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్5. జయశంకర్ భూపాలపల్లి %-% పోదెం వీరయ్య6. జనగాం %-% ప్రభుత్వ బీర్ల ఐలయ్య7. జోగులాంబ గద్వాల్ %-% ఏపీ జితేందర్ రెడ్డి8. కామారెడ్డి %-% పటేల్ రమేశ్ రెడ్డి9. కరీంనగర్ %-% మంత్రి శ్రీధర్ బాబు10. ఖమ్మం %-% డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క11. కుమ్రం భీం ఆసిఫాబాద్ %-% మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్12. మహబూబాబాద్ %-% ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్13. మహబూబ్‌నగర్ %-% మంత్రి జూపల్లి కృష్ణారావు14. మంచిర్యాల %-% హరకర వేణుగోపాల్15. మెదక్ %-% ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు16. మేడ్చల్ పట్నంమహేందర్‌రెడ్డి17.ములుగు %-% మంత్రి సీతక్క18. నాగర్‌కర్నూల్ %-% జి చిన్నారెడ్డి19. నల్లగొండ %-% మంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి20. నారాయణపేట %-% గుర్నాథ్ రెడ్డి21. నిర్మల్ %-% రాజయ్య సిరిసిల్ల22. నిజామాబాద్ %-% అనిల్ ఎరవత్రి23. పెద్దపల్లి%-% నేరెళ్ల శారద24. రాజన్న సిరిసిల్ల %-% ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్25. రంగారెడ్డి %-% వేం నరేందర్ రెడ్డి26. సంగారెడ్డి %-% మంత్రిదామోదర రాజనర్సింహ27. సిద్దిపేట %-% మంత్రి పొన్నం ప్రభాకర్28. సూర్యాపేట %-% మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి29. వికారాబాద్%-% స్పీకర్ గడ్డంప్రసాద్కుమార్30. వనపర్తి %-% ప్రీతం31. వరంగల్మత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి32. యాదాద్రి భువనగిరి %-% మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్ రెడ్డి

ఉదయ్‌రాజ్‌కు పెరుగుతున్న ఆదరణ

- ఆదరించి, గెలిపించండి
- ప్రజా సేవ చేస్తా....

టీ మీడియా, ఆగస్టు 13, ముదిగొండ :

యూత్ కాంగ్రెస్ ముదిగొండ మండల అధ్యక్షుడుగా పోటీ చేస్తున్న యువ నాయకుడు తోటమళ్ల ఉదయ్‌రాజ్‌కు మండల వ్యాప్తంగా ఆదరణ పెరుగుతుంది. ఉదయ్‌కు మండలంలోని కాంగ్రెస్ నాయకులు, పలువురు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉదయ్‌రాజ్ మాట్లాడుతూ... మండలంలో ప్రతి గ్రామంలో యువతను ముందుకు తీసుకువచ్చి వారిని ఒక లీడర్‌గా తయారు చేస్తాను అని అదేవిధంగా యువతకు ఎటువంటి సమస్యలు వచ్చిన వారి తరుపున పోరాడి వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తాను అని తెలిపారు. మండలంలో యూత్ అధ్యక్షులుగా పోటీ చేస్తున్నందున క్రమ సంఖ్యం 1 పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీలో ఎటువంటి పదవులు లేకపోయిన ఒక బాధ్యత యుతంగా ప్రజా సేవ కోసం కష్టపడినాను అని పార్టీ తరపున యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పోటీలో వున్నానని, భారీ మెజారిటీతో మండల యువజన అధ్యక్షుడుగా గెలిపించాలని కోరారు.

కార్పెంటర్ సంఘం నాయకుని పరామర్శించిన మాజీ మంత్రి

టీ మీడియా, ఆగస్టు 13, వనపర్తి బ్యూరో :

కార్పెంటర్ సంఘం నాయకులు మాణాయ్య చారీ కుమారుడు రాజశేఖరా చారీ ఇటీవలి ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సుధా నర్సింగ్ హోం నందు చికిత్స తీసుకుంటున్న రాజశేఖర చారిని ప్రమార్శించి ధైర్యం చెప్పారు అండగా ఉంటానని అధైర్యపడవద్దు అని అన్నారు. డాక్టర్.శ్రీనివాస్ రెడ్డిని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు.నిరంజన్ రెడ్డి వెంట మాణిక్యం, పరంజ్యోతి,గులాం ఖాదర్ ఖాన్, నీల స్వామి,మహేశ్వర్ రెడ్డి, దేవార్ల . నరసింహ, ఇన్వర్టర్.పాషా,చిట్యాల.రాము,గౌడ నాయక్ , సుధాకర్ రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపైన జెండా ఎగరవేయాలి

- పట్టణ అధ్యక్షులు బచ్చురామ్

టీ మీడియా, ఆగస్టు 13, వనపర్తి బ్యూరో :

బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బచ్చురాం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు నారాయణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి పాల్గొని ప్రతి వార్డ్ కు జెండాలు పంపిణీ చేయడం జరిగింది. హర్ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపైన ఎగురవేయాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రతి ఇంటిపైన జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. 15 ఆగస్టు రోజున జిల్లా పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ తర్వాత 77 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా 77 మీటర్ల జెండా కార్యక్రమం ర్యాలీ ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్క బిజెపి రాష్ట్ర నాయకులు పదాధికారులు వనపర్తి లోని కాలేజీలు స్టూడెంట్స్ బిజెపి కార్యకర్తలు జాతీయవాదులు, మేధావులు అభిమానులు, భూత్ అధ్యక్షులను పాల్గొనాలని వనపర్తి పట్టణ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారు కుమారస్వామి పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు, మామిల్లపల్లి రాయన్న సాగర్, పీఎం రాము బొడ్డుపల్లి వెంకటయ్య లక్ష్మీనారాయణ రాజనగరం రవి శివ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో మెలగాలి

- తిరుమల తిరుపతి శ్రీనివాసుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, ఆగస్టు13, వనపర్తి బ్యూరో :

వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ కలకాలం సుఖశాంతులతో మెలగాలని, ఆయురారోగ్య అష్టఐశ్వర్యాలతో కళకళలాడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆ తిరుమల తిరుపతి శ్రీనివాసుని వేడుకున్నారు. మంగళవారం ఆయన తన సతీమణి శారదా రెడ్డి కుమారుడు నవనీత్ రెడ్డిలతో కలిసి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాతల, అణగారిన వర్గాల ,బీద ప్రజల ,మహిళల, విద్యార్థుల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలన్నా లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పరామర్శించిన జిల్లెల

టీ మీడియా, ఆగస్టు 13, వనపర్తి బ్యూరో:

హైదరాబాద్ క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన నరసింహ నాయుడు ను పరామర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . చిన్నారెడ్డి నరసింహ తో మాట్లాడుతూ మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయం ను చేస్తాం అని తెలియచేశారు.

జాతీయస్థాయి కీర్తి పురస్కార్‌ను అందుకున్న రమణయ్య

టీ మీడియా,ఆగస్ట్ 13,గోదావరిఖని :

జాతీయస్థాయి జానపద గాయకులు నృత్య కళాకారులు గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు జీడికే ఓసిపి త్రీ లో ఈపీ ఫిట్టర్ గా పనిచేస్తున్న కనకం రమణయ్య ఈనెల 10,11 తేదీలలో తారా ఆర్ట్స్ అకాడమీ హైదరాబాదు వారు ఎన్టిపిసి లో నిర్వహించిన జాతీయస్థాయి కలోత్సవాలలో కనకం రమణయ్య నల్ల వజ్రం జాతీయస్థాయి కీర్తి పురస్కార్ ను తార ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు సంకె రాజేష్,ఏసీపీ ప్రతాప్ రాజు టీవీ సినీ నటులు లోహిత్ కుమార్,సాగర్ సినీ గాయకులు ప్రణయ్ కుమార్,మొదలగువారి చేతుల మీదుగా పురస్కార్ ను అందుకున్నారు.కోల్ ఇండియా కల్చరల్ పోటీలలో మూడుసార్లు జానపద బృంద నృత్యంలో పాల్గొని బంగారు పతకాలను సాధించినాకనకం రమణయ్య ఇన్ని సంవత్సరాలుగా చేస్తున్న కళాసేవను గుర్తించి తారా ఆర్ట్స్అకాడమీ వారు ఈ యొక్క అవార్డుతో సన్మానించినందులకు తారా ఆర్ట్స్అకాడమీ సెలక్షన్ కమిటీకి వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ కు, కనకం రమణయ్య ధన్యవాదాలు తెలియజేసినారు.రమణయ్య కు ఈ పురస్కార్ రావడం పట్ల కళాకారులు సిరిపురం శ్రీనివాస్,మేకప్ అంజన్న, బోడకుంట వెంకట్రాం,నాగుల శ్రీనివాస్,గద్దల శశిభూషణ్,ఎల్. వెంకటేశ్వరరావు,సింగరేణి అధికారులు, ఉద్యోగులు,శుభాకాంక్షలు తెలియజేశారు.

శరీర అవయవ దాన అవగాహన సదస్సు

టీ మీడియా, ఆగస్టు 13, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో, అఖిల భారత శరీర అవయవదాతల సంఘం, వ్యవస్థాపకురాలు అండ్ సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు చైర్పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర శరీర అవయవదాతల సంఘం. తెలంగాణరాష్ట్ర అధ్యక్షురాలు కాట్రగడ్డ భారతి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శరీర అవయవదాతల సంఘం జాయింట్ సెక్రటరీ, బొల్లి. ఆదామ్ రాజ్ అధ్యక్షతన జరిగిన శరీర అవయవ దాన అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ జయచంద్ర మోహన్ డిఎంహెచ్ఓ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోరి సాటి మనుషులకు అవయవ దానం చేయడం అన్ని దానాల కంటే గొప్పదానం అని ఎన్నో అంశాలు చెప్పడం జరిగింది. అఖిలభాత శరీరావతల సంఘం వ్యవస్థాపకురాలు గూడూరు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ అలాగే తెలంగాణ రాష్ట్ర జరిగాతల సంఘం అధ్యక్షురాలు కాట్రగడ్డ భారతి, ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా విజ్ఞాన దర్శిని ఫౌండర్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ సమాజంలో శరీర అవయవ దానం గురించి అవగాహన చేసుకోవాలని అన్ని దానాల కంటే గొప్పదనం శరీర దానం మనం మరణించిన తర్వాత మన అవయవాలను దానం చేసి అందులకు చూపునిద్దాం 8 అవయవ దానంతో ఎనిమిది మంది జీవితాల్లో వెలుగు నింపుదాం అని చెప్పారు. ట్రాన్సి స్పెక్ట్ సభ్యురాలు కన్యాకుమారి అవయవ దానం గురించి అందరూ అవగాహన కల్పించుకొని సాటి మనిషికి సహాయం చేయాలని కోరారు. డాక్టర్ సంతోషి జనరల్ సర్జరీ డాక్టర్ బంగారయ్య ఆర్ఎంఓ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలి మరణించి మన అవయవాలు మట్టిలో కలపడం కంటే సాటి మనిషికి దానం చేసి వారి జీవితాలను కాపాడుదాం పని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అవయదాతల సంఘం వనపర్తి జిల్లా కన్వీనర్ గంజి కొప్పుల మహేష్, అవయవ దాతల సంఘం సభ్యుడు ఆర్మీ కృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు 140 జిల్లా కోర్టు సి మోహన్ కుమార్ యాదవ్ , ప్రజా కవి జనజ్వాల , సాహితి కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ ,డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏసోప్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గంధం భగత్,డాక్టరేట్ జర్నలిజం చంద్రశేఖర్, నందిమల్ల రాములు, గంధం నాగరాజు , డిటిఎఫ్ నాయకులు శివారెడ్డి , శరీర అవయవ దాన సభ్యులు ఉదయ్ కుమార్, శోభారాణి, బొల్లి భాగ్యమ్మ, మంద ప్రశాంత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సామల వెంకటేష్ కుమారుడు సామల పవన్ డాక్టర్ రెండవ సంవత్సరము చదువుతున్నారు. అతనికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి ట్రస్ట్ చైర్పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి 15 వేల రూపాయల చెక్కును తల్లిదండ్రులకు ఇవ్వడం జరిగింది.

యూరప్‌లో హసనాబాద్ యువకుడు మృతి

- డబ్బు డిమాండ్ చేస్తున్న స్నేహితులు

టీ మీడియా, ఆగస్టు 13, పెద్దదోర్నాల (ప్రకాశం) :

బతుకుదెరువు కోసం వేరే దేశం వెళ్లిన యువకుడు విగతజీవిగా మారాడు. అతడి శవాన్ని చూపించాలన్నా రూ.2 లక్షలు ఇవ్వాలంటూ స్నేహితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన మంగళవారం వెలుగుచూసింది.పెద్దదోర్నాల మండలంలోని హసనాబాద్ గ్రామానికి చెందిన ఒంటేరు చిన్న ఆవులయ్య, రాజేశ్వరిలకు ఐదుగురు సంతానం. వారిలో నలుగురు ఆడపిల్లలు కాగా ఒంటేరు శివన్నారాయణ మగ పిల్లవాడు. దీంతో తల్లిదండ్రులు శివన్నారాయణను అల్లారుముద్దుగా పెంచుకున్నారు. మంచి చదువు చదివించారు. శివన్నారాయణకు 30 ఏళ్ల వయస్సు రావడంతో పెళ్లి చేద్దామనే ఆలోచనలో పడ్డారు. అయితే శివన్నారాయణ మరో రెండేళ్లు ఆగి పెళ్లి చేసుకుంటాను అప్పట్లోగా ఇతర దేశాలకు వెళ్లి నాలుగు రూపాయలు సంపాదించుకుంటానని తల్లిదండ్రులతో చెప్పి ఒప్పించాడు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా బెంగుళూరులో విధుల్లో చేరాడు. ఇతర దేశాలకు అవకాశం రావడంతో ఏడు నెలల క్రితం యూరప్ లోని అర్మేనియాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ విధుల్లో చేరాడు. కొంతకాలం సొంతంగానే ఇల్లు తీసుకొని ఉంటూ విధులు నిర్వహించాడు. 15 రోజుల క్రితం అక్కడ పరిచయమైన స్నేహితులతో కలిసి హాస్టల్లో చేరాడు. ఈనెల 8వ తేదిన ఇద్దరు స్నేహితులతో కలిసి అక్కడ ఒక పార్టీకి వెళ్లాడు. ఇద్దరు స్నేహితులు మద్యం సేవించారు. శివన్నారాయణ మంచినీరు మాత్రమే తాగాడు. హాస్టల్ కు వచ్చిన తర్వాత శివన్నారాయణకు వాంతులు, విరేచనాలు అయ్యాయి. ఈ విషయం హసనాబాద్ లోని తల్లిదండ్రులకు ఫోన్లో మాట్లాడి చెప్పాడు. 9వ తేది నుంచి శివన్నారాయణ ఫోన్ మాట్లాడడం లేదు. అతని స్నేహితులు మాత్రమే శివన్నారాయణ తల్లితండ్రులతో మాట్లాడుతున్నారు. వాంతులు, విరేచనాలు అవుతుంటే ఆసుపత్రిలో చేర్పించామని, చికిత్సలు అందిస్తున్నారని చెప్పారు. తీరా 10వ తేదిన శివన్నారాయణ చనిపోయినట్లు సమాచారం ఇచ్చారు. తమ కుమారుడు చనిపోయిన సమాచారం తల్లిదండ్రులకు 12వ తేదీన తెలిసింది.

రూ. రెండు లక్షలు ఇస్తేనే శవాన్ని చూపిస్తాం : స్నేహితులు

చనిపోయిన తన కొడుకు శవాన్నైనా పంపించండి అంటూ శివన్నారాయణ స్నేహితులను శివన్నారాయణ తల్లిదండ్రులు ఫోన్లో ప్రాధేయపడుతున్నా అతడి స్నేహితులు కనికరించడం లేదని కంటనీరుపెట్టుకుంటున్నారు. రూ.రెండు లక్షలు ఇస్తేనే శవాన్ని చూపిస్తామంటున్నారని శివన్నారాయణ తండ్రి చిన్న ఆవులయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కాగా శివన్నారాయణ అకౌంట్లో ఉన్న రూ. 10 లక్షలు కూడా స్నేహితులు డ్రా చేసుకున్నట్లు చిన్న ఆవులయ్య ఆరోపించారు. తన కుమారుడు చావుపై అతని స్నేహితులపై అనుమానం ఉన్నట్లు వాపోయారు. కుటుంబాన్ని పోషిస్తాడనుకుంటే ఉద్యోగం కోసం ఇతర దేశాలు వెళ్లి శవంగా మారాడని గుండెలు బాదుకుంటున్నారు. తన కుమారుడి శవాన్ని అయినా అప్పగించాలని కోరుతున్నారు. శివన్నారాయణ మరణ వార్తతో హసనాబాద్ గ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది.

ముఖ్యమంత్రిసహాయ నిధి చెక్కుల పంపిణి

టీ మీడియా, ఆగస్టు 13,వెల్గటూర్ :

మండల కేంద్రం మండల కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపత్రి శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు గుల్లకోట గ్రామానికి చెందిన లబ్దిదారులకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండపల్లి ఎంఆర్ఓ స్థానిక ఎంపీడీఓ లబ్దిదారులు జనగారి రాజేశం 57వేలు, వనం లచ్చయ్య 12వేలు, రేణిగుంట రంజిత్ కుమార్ 27 వేలు, వనం లత 10వేలు, జాగిరి రమేష్ 24వేలు, గోలే సతీష్ 60వేలు, వనం శ్రీనివాస్ 7,వేలు, గొల్లపల్లి నాగలక్ష్మి 15వేలు, భీసగోని భాస్కర్ 8వేలు,65వేల,2లక్షల 20 వేల చెక్కుల ను లబ్ది దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ తాటిపర్తి శైలేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్,కాంగ్రెస్ నాయకులు గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,బుసరపు భూమయ్య గౌడ్,గోనె సంతోష్ గౌడ్ ఎండపల్లి ఎంఆర్ఓ ఉమ్మడి మండలాల ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ వర్ధంతి

టీ మీడియా, ఆగస్టు 13, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఫ్లోరెన్స్ నైటింగేల్ 114 వ వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అంటారు . నైటింగేల్ జన్మదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా నర్సుల దినోత్సవంగా జరుపుకుంటారు వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని తీసుకొచ్చిన మహనీయురాలు ఫ్లోరెన్స్నైటింగేల్ప్రజల ఆరోగ్యరక్షణలో అందించినతోడ్పాటు గుర్తుగాప్రపంచ వ్యాప్తంగామే12న నర్సులదినోత్సవంగా జరుపుకుంటారు. మహనీయులను తెలుసుకోవాలని వారి బాటలో నడవాలని ఈ సందర్భంగా రాజారాంప్రకాష్ కోరారు.ఈ కార్యక్రమంలో బూరోజు గిరిరాజచారి పాల్గొని లేడీ విత్ ద ల్యాంప్ ఫ్లోరెన్స్ నైటింగేల్ గురించి మాట్లాడారు. బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు కావలి బాలస్వామి నాయుడు,బాలేమియా , మల్లెపు నరసింహ, నాయకులు పరమేశ్వర చారి, సత్యంచారి, మాధవాచారి,రెడ్డి సేవా సంఘం నాయకులు రఘునాథ్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి పాటుపడండి

- ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి..

టీ మీడియా, ఆగస్టు 13, మహానంది:

గ్రామాల్లోని పంచాయతీల అభివృద్ధికి, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాటుపడాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో రెండవ రోజు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీల నిర్వహణలో సర్పంచులు, కార్యదర్శులు పరస్పర అవగాహనతో, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధి లైట్ల నిర్వహణ తదితర అంశాలు పై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజావసరాల దృష్ట్యా గ్రామ పంచాయతీలు, తప్పనిసరిగా కొన్ని అంశాలపై దృష్టి పెట్టి, పని చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందన్నారు.అనంతరం తిమ్మాపురం గ్రామంలోని చెత్త నుండి, సంపద తయారీ కేంద్రం ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,ఈఓఆర్డి శివ నాగజ్యోతి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, పీఆర్ఏఈ రాముడు, వివిధ గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్ర,షెడ్ మిత్రలు పాల్గొన్నారు.

ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసులు గా ఉంటూ న్యాయాన్ని కాపాడండి

- టిడిపి నాయకులు వి. మహేష్

టీ మీడియా, ఆగస్టు 13, సిరివెళ్ల:

ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసులు గా ఉంటూ న్యాయాన్ని కాపాడాలని మహాదేవపురం టీడీపీ నాయకులు వి. మహేష్ పేర్కొన్నారు. మంగళవారం సిరివెళ్ల మండలానికి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టి, సిరివెళ్ల పోలీస్ స్టేషన్ కు వచ్చిన సందర్భంగా మహాదేవపురం టిడిపి నాయకులు మహేష్ ఎస్సై పీరయ్యను కలిసి శాలువా, పూలమాల,వేసి స్వాగతించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మహేష్ మాట్లాడుతూ.. శాంతి భద్రతలను పరిరక్షించడం, అసాంఘిక కార్యకలాపాలకు చోటు ఇవ్వకుండా, ఉన్నతాధికారుల ఆదేశాలు అమలుపరుస్తూ, చట్టాన్ని రక్షిస్తూ న్యాయాన్ని కాపాడంలో, ప్రేక్షక పాత్ర వహిస్తూ ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసు గా ఉంటూ,న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి యొక్క సమస్యలపై, న్యాయ అన్యాయాలను క్షుణ్ణంగా పరిశీలించి, న్యాయాన్ని గెలిపించే దిశగా విధులు నిర్వహించాలని తెలిపారు.తమ యొక్క విధులకు మా యొక్క సహాయ సహకారాలు అన్నివేళలా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు శంకర్, మాలిభాష, చిన్నా , దత్తాత్రేయ, మధు, విక్టర్ లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి అండ

- రు 25వేలు ఆర్థిక సహాయం

టీ మీడియా, ఆగస్టు 13, వనపర్తి బ్యూరో :

టిఆర్ఎస్వి మాజీ విద్యార్థి నాయకులు ఉదయ్ కిరణ్ చారి(చిమనగుంటపల్లి) ఇటీవల వ్యక్తిగత కారణాలతో మరణించడం జరిగింది. ఉదయ్ కిరణ్ చారి కుటుంబానికి గౌరవ నిరంజన్ రెడ్డి వ్యక్తిగతంగా 25000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉదయ్ కిరణ్ గతంలో కొద్దిరోజులు టిఆర్ఎస్వి విద్యార్థి విభాగంలో చురుకుగా పనిచేసి వ్యక్తిగత కారణాలతో పార్టీకి దూరంగా ఉంటూ రావడం జరిగిందని ఇటీవల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ విజయానికి కృషి చేశారు అని ఏది ఏమైనా చిన్న వయసులో క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం అని అన్నారు.ఉదయ్ మరణం నిరంజన్ రెడ్డి కి దిగ్భ్రాంతి కలిగించిందని మానవతాదృక్పతంతో కుటుంబ సభ్యులను ఆదుకోవాలన్న ఒకే ఒక సదుద్దేశంతో 25000/- రూపాయలు అందించడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కుటుంబ సభ్యులు నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, యువత అధ్యక్షులు సూర్యవంశపు.గిరి,బి.ఆర్.ఎస్. వి కో.. ఆర్డీనెటర్ హేమంత్ ముదిరాజ్, మహేశ్వర్ రెడ్డి, చిట్యాల.రాము,గ్రామ నాయకులు రామకృష్ణ, ధర్మశాస్త్రి,హర్షవర్ధన్ రెడ్డి, షెంసుద్దీన్,రమేష్ నాయక్,సత్య,విష్ణు గౌడ్,భీముడు,రాంచేంద్రి పాల్గొన్నారు.

వేణుస్వామికి మహిళా కమిషన్ నోటీసు

టీ మీడియా, ఆగస్టు 13,హైదరాబాద్ బ్యూరో:

ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామికి తెలంగాణ మహిళా కమిషన్ నోటీసులు పంపింది. తాజాగా ఆయన వివాదాస్పద వీడియోపై కమిషన్ నోటీసులు జారీ చేసింది. నాగ చైతన్య, శోభిత ధూళిపాళల నిశ్చితార్థం తర్వాత వేణుస్వామి వారి జాతకాన్ని తెలియజేస్తూ ఓ వీడియోను విడుదల చేసిన సంగతి తెలిసిందే. నాగ చైతన్య, శోభ

తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోగాలు

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ షార్ పర్యటన

టీ మీడియా, ఆగస్టు 13, సూళ్లూరుపేట :

తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోగాలు చేయడం ఇస్రోకే సాధ్యమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. జాతీయ అంతరిక్ష దినోత్సవానికి నన్ను ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. శాస్త్రవేత్తల మీద అపారమైన గౌరవం ఉందని.. భారతదేశ చిత్రపటాన్ని అగ్రస్థానానికి తీసుకొచ్చిన ప్రతి ఒక్క శాస్త్రవేత్తలకు నా జోహార్లు అని కొనియాడారు. ఉపగ్రహాలను అంతరిక్ష కక్షలోకి ప్రవేశపెట్టాలంటే ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి ఉంటారని శాస్త్రవేత్తలను కొనియాడారు. ఒకే ఉపగ్రహం ద్వారా 108 శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపించడం అంటే మాటలు కాదని%%%అది మన శాస్త్రవేత్తలకే సాధ్యమైందని తెలిపారు. స్కూలు విద్యార్థి నుండి నాకు షార్ కేంద్రమైన శ్రీహరికోటను చూడాలని కల ఉండేదనీ, నేటికీ కల నిజమైందనీ ఆనందం వ్యక్తపరిచారు. ప్రయోగాలు విఫలమైన తరుణంలో వెన్నుంటి ప్రోత్సహించి

శాస్త్రవేత్తలకు ధైర్యమిచ్చి మరలా ప్రయోగంలో సక్సెస్ సాధించిన ప్రయోగమే చంద్రయాన్ -2 ప్రయోగమన్నారు. ముందుగా రేణిగుంట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీహరికోటకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేరుకున్నారు. షార్‌లోని ఎం.ఆర్ కురూప్ ఆడిటోరియంలో జరిగే అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొని, జోతి ప్రజ్వలన చేసి అంతరిక్ష దినోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం షార్‌లోని అన్ని విభాగాలను, రాకెట్ అనుసంధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో షార్ డైరెక్టర్ రాజరాజన్, డిప్యూటీ డైరెక్టర్ రఘురాం, అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్, షార్ కంట్రోలర్ శ్రీనివాసులు రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ, కలెక్టర్, ఎస్పీ, శాస్త్రవేత్తలు ఉద్యోగులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన రోడ్డు వేయాలి

బెంగళూరు నుండి ఉపగ్రహాలను తీసుకువచ్చే క్రమంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని శాస్త్రవేత్తలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన రోడు వేయాలని కోరారు. వెంటనే స్పందించిన పవన్ కలెక్టర్‌తో మాట్లాడి బుచ్చినాయుడు కండ్రిక నుండి మన్నారు పోలూరు వరకు శ్రీ కాళహస్తి రోడ్డును 17 కిలోమీటర్ల మేర యుద్ధ ప్రాతిపదికన రోడ్లను వేయాలని ఆదేశించారు. దానికి సంబంధించిన నిధులను ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే సమకూరుస్తానని ఆయన హామీ ఇచ్చారు.

అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం

- అనుమతిలేని వెంచర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు
- హర్షిస్తున్న గ్రామస్తులు

టీ మీడియా, ఆగస్టు 13, జనగామ :

అనుమతులేని వెంచర్ పై సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన బాషాకు గ్రామస్థులు ఫిర్యాదు చేయగా స్పందించిన కలెక్టర్.లి దేవరుప్పుల మండలం,నీర్మల గ్రామంలోని గత రెండు సంవత్సరాల క్రితం అనుమతులేని వెంచర్ ఇష్టారాజ్యంగా కొనసాగుతుందని, 3,6,8,22,23,24,30,31,32,44 గల భూమి 16 ఎకరాల భూమిలో సగటు మూడెకరాలు స్థానిక తహసిల్దార్ నాలా చేసిన సర్వే నెంబర్లు 30, 31, 32.ఈ నెంబర్లను నాలా చేయగా దాన్ని గుంటల వారీగా చేయడంతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయం గండి కొట్టిన తహసిల్దార్ వారిపై చర్య తీసుకోవాలని,మిగతా లేఔట్ కు ఎకరానికి నాలుగు గుంటలు ఇవ్వాల్సిన భూమిని ఇవ్వకుండా అక్రమంగా ప్లాట్లు అమ్ముకుంటున్నారని,గ్రామపంచాయతీకి రావాల్సిన ఎకరం 24 గుంటలు భూమి రావలసిన గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారని,ఎకరం 24 గుంటలు గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేసి అనుమతులు తీసుకోవలసింది ఉండగా అధికారులను పక్కదారి పట్టించి ఇష్టారాజ్యంగా వ్యాపారం నడుపుకుంటున్నారని సోమవారం జిల్లా కలెక్టర్ కు నీర్మాల గ్రామస్తులు సింగారపు రమేష్,చింతల రవీందర్ రెడ్డి,పయ్యంలా బిక్షపతి, కాసర్ల మాధవరెడ్డి, నల్ల నరేందర్,వడ్లకొండ ప్రశాంత్ తదితరులు ఫిర్యాదు చేశారు.అందులో భాగంగానే మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమంగా నిర్మించిన గోడలను,షెడ్డును,సైడ్ వాల్ ను డోజర్ సహాయంతో దగ్గరుండి కూల్చివేయించిన తహశీల్దార్ హుస్సేన్,ఎంపిఓ సురేష్,ఆర్ఐ లు రాజు,ఆంధ్రయ్య,తదితరులు.

నీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు

టీ మీడియా, న్యూస్ ఆగస్ట్ 13, పెద్దదోర్నాల :

దోర్నాల మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో బీసీ కాలనీలో భూగర్భ జలాలు ఎండిపోయి, గ్రామపంచాయతీ మోటార్స్ కాలిపోవటంతో త్రాగునీటికి ఇబ్బందులు పడుతూ చిన్న గుడిపాడు గ్రామంలో రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు ఈ క్రమంలో సుమారుగంటసేపు ట్రాఫిక్కు అంతరాయం కలిగింది,మంచినీరు అందించాలని నినాదాలు చేస్తూ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు, అధికారులు ఇప్పటికైనా తమ సమస్యలను గమనించి కనీసం ట్యాంకర్ల ద్వారా అయినా నీరు అందించాలని చిన్నగుడిపాడు బీసీ కాలనీ గ్రామస్తులు తెలియజేశారు, ఎన్నిసార్లు అధికారులకు తమ గోడు విన్నయించుకున్న చౌటోడు ముందు శంఖం గా ఉందని వాపోయారు

తహసిల్దార్ ను కలిసిన తెదేపా నాయకులు

టీ మీడియా, ఆగస్టు13, మహానంది:

మహానంది తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన రమాదేవిని మంగళవారం బొల్లవరం, బుక్కాపురం, శ్రీనగరం, అల్లినగరం, పుట్టుపల్లె గ్రామాల తెదేపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం రైతులు, ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను పరిష్కరించాలని, పార్టీలకు అతీతంగా ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కాకర్ల శివ, నాగరాజు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, అబ్దుల్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులు పత్రాలను తాసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలి

టీ మీడియా ,ఆగస్టు 13, పెద్ద దోర్నాల:

పెద్ద దోర్నాల మండల పరిధిలో నేషనల్ హైవే 765 నెంబర్ పై వెళుచున్నది, ఇందులో భాగంగా భూ సేకరణ చేయటం జరుగుతున్నది, పెద్ద దోర్నాల ఇంచార్జి తాసిల్దారు పి. సైలేంద్ర కుమార్ .మీడియాకు తెలియజేశారు ఈ క్రమంలోపెద్ద దోర్నాల మండలంలో .ఫ్లాట్లు 20 నుండి 25 సంవత్సరాల మధ్య వేసినట్లు రెవిన్యూ సిబ్బంది తెలియ చేసినట్లు తెలిపారు, సదరు ఫ్లాట్లకు సంబంధించిన లేఔట్స్ లేకపోవడంతో పాటు సదర్ ఫ్లాట్లు ఎవరికి చెందినవో తెలియకపోవటం వలన భూ సేకరణ చేయడం కుదరక ఆలస్యం అవుతుందని, కొన్నవారు దూర ప్రాంతాల్లో ఉన్నావారు కావడంతో భూ సేకరణ చేయటం ఆలస్యం అవుతుందని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు భూ సేకరణలో ఎవరి భూములయితే నేషనల్ హైవే రోడ్డు పరిధిలో పోయాయో వారికి సంబంధించిన భూమి పత్రాలు డాక్యుమెంట్లు(కొనుగోలు దారుని పేరు, ఫోన్ నెంబర్, చిరునామా) ఈసీ, తదితర వివరాలను పెద్ద దోర్నాల మండలం తాసిల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తాసిల్దార్ కానీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కానీ, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ కానీ తెలియజేసి తమ ఆధారాలను మొత్తం కార్యాలయంతో సమర్పించినట్లయితే వారికి నష్టపరిహారం గవర్నమెంటు రేటు ప్రకారం ఇవ్వటం జరుగుతుందని పెద్ద దోర్నాల ఇంచార్జ్ తాసిల్దార్ పీ, సైలెంద్ర కుమార్ తెలియజేశారు,అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 16వ తేదీ నుండి 30 వరకు ప్రతి రెవిన్యూ గ్రామంలో ఈ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలియజేశారు ఇంచార్జ్ తాసిల్దార్ మాట్లాడుతూ. గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాల నే ఉద్దేశంతో నే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తెలిపారు, మండల పరిధిలోని ప్రతి గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించడానికి షెడ్యూలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు, ఇన్చార్జి తాసిల్దార్ గా నియమితులైన పి. శైలేంద్ర కుమార్, నేషనల్ హైవే ఏ. ఈ, రావి. రాధిక, మండల రెవెన్యూ ఆర్. ఐ. వెలుదండ్ల నాగేశ్వరరావు. విఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు,

ఇంటి యజమానులకు న్యాయం చేస్తాం

- ఎన్టిపి నిర్మాణం పనులకు అనుకూలం

టీ మీడియా,ఆగస్టు 13, గోదావరిఖని ప్రతినిధి:

గోదావరిఖని గంగానగర్ లో నివాసం ఉంటున్న 140 ఇండ్ల కూల్చివేత బాధాకరమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, వేల్పుల కుమారస్వామిలు పేర్కొన్నారు. సుమారు 350 మంది కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. నగరపాలక నిధులు రూ.100 కోట్ల రూపాయలతో ఎన్ టీ పీ నిర్మాణం చేపట్టడం కోసం గంగానగర్ లోని పలు ఇండ్లను తొలగించడం బాధాకరమైనప్పటికీ,ఎన్టిపి ప్లాంట్ నిర్మాణం కోసం కూల్చివేత తప్పదన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ను కోరగా ఇల్లు కోల్పోయిన బాధితులకు సమీపంలోని స్థలంలో ఇండ్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో డీసీపీ, ఏసిపి, గోదావరిఖని వన్ టౌన్ సిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, దీటి బాలరాజు, సిపిఎం పార్టీ కార్యదర్శులు, ఎం.రామాచారి లో ఉన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

టీ మీడియా, ఆగస్టు 13, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి పట్టణంలో లోని మున్సిపాలిటీ పరిధిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధిత కుటుంబాలకు ఇంటి దగ్గరికి వెళ్లి చెక్కులు పంపిణీ చేసిన వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ , వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ , వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. వనపర్తి మునిసిపాలిటీ పరిధిలో నీ 6, 15, 17 ,22, 25, 27, 28, 30 వార్డులలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 32 చెక్కులను బాధితుల కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, నక్క రాములు, చీర్ల సత్యం సాగర్, సుమిత్ర యాదగిరి, లక్ష్మీ రవి యాదవ్, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ ,సత్యమ్మ శరవంద , విభూతి నారాయణ, జంపన్న, వినోద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఆర్.బి రవి సాగర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లతీఫ్, ఈరపోగు శ్రీనివాసులు, రఘు యాదవ్, బోలమోని నరసింహ, పులిజర్ల బాలరాజ్ గౌడ్, వినోద్ కుమార్, ఏ ఆర్ గౌడ్, శివ గౌడ్, వసీం, ఇర్ఫాన్, ఆరిఫ్, ఫజల్, జాంగిర్, తిరుపతి, అస్లాం, నందిమల్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ రెడ్డి హత్య నిందితులను గుర్తించాలి

- డిజిపి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తాం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

టీ మీడియా,ఆగస్టు 13, చిన్నంబావి:

చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి, హత్యకు గురైన విషయం తెలిసిందే మంగళవారం నాడు శ్రీధర్ రెడ్డి,కుటుంబాన్ని రాష్ట్ర బి.ఆర్.యస్.నాయకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ప్రమర్శించారు. అనంతరం చిన్నంబావి మండల కేంద్రంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి, హత్య జరిగి మూడు నెలలు కావస్తున్నా కేసు ముందుకు సాగాక పోవడం ఆశ్చర్యంగా ఉందని, ఈ కేసును రాజకీయ ఒత్తిడిల కారణంగా పోలీసులు నీరుగారుస్తున్నారని అన్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిట్టును ఆదేశించిన, సిట్టు బృందం ఘటన స్థలాన్ని పరిశీలించిన ఇప్పటి వరకు కేసులో ఎలాంటి పురోగతి సాధించకపోవడం పోలీసు శాఖ కు ఒక మచ్చ అని అన్నారు. మేము డిజిపి ని కోరేది ఒక్కటే వారం పది రోజుల్లో నిందితులను గుర్తించాలని, నిందితులను గుర్తించని పక్షాన శ్రీధర్ రెడ్డి, కుటుంబ సభ్యులతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తల తో కలిసి నేరుగా డీజీపీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. పోలీసులు నిందితులను పట్టుకోమంటే వారిని వదిలిపెట్టి బాధిత కుటుంబ సభ్యులకు చెందిన వ్యక్తులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు సమంజసం అని, బిఆర్ఎస్ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేయడం పోలీస్ శాఖకు తగదని ఆయన అన్నారు. నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే ఒక పెద్ద మనిషి రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి గా ఉండి ఘటన జరిగి మూడు నెలలు కావస్తున్న బాధిత కుటుంబాన్ని పరామర్శించక పోవడం, పైగా హత్యకు గురైన శ్రీధర్ రెడ్డి పై నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదని ఆయన అన్నారు. రాష్ట్ర డిజిపి ఈ కేస్ పై చొరవ తీసుకొని వారం పది రోజుల్లో గా నిందితులను గుర్తించాలని డీజీపీని పత్రిక ముఖంగా కోరారు.

ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, తో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రంగినేని అభిలాషరావు, మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, బాధిత కుటుంబ సభ్యులు శేఖర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు చిన్నారెడ్డి,రామన్ గౌడ్,కురూమయ్య,ఖాజా భాషా, యువ నాయకులు పరమేష్,జి.వి.కె.నాయుడు,జింకల రమేష్,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి అభినందనలు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

టీ మీడియా, ఆగస్టు13, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో పెబ్బేరు బస్టాండ్ సమీపంలో సోమవారం రాత్రి పెబ్బేరు పోలీసులు గస్తీ (బీట్) నిర్వహిస్తుండగా బస్టాండ్ సమీపంలో ఒక వ్యక్తి ఒక షాపు ముందర అనుమానాస్పదంగా తిరుగుతుండగా అట్టి వ్యక్తిని విచారించి ఎవరు నీవు అని అడగగా అతను పోలీసు వారిని చూసి అక్కడ నుంచి పరిగెత్తి పోయినాడు అనుమానం వచ్చి అట్టి షాపు ను పరిశీలించి చూడగా షాపు యొక్క షట్టర్ కొద్దిగా తీసి ఉండటంతో అక్కడ వెళ్లి చూడగా లోపల ఇద్దరు వ్యక్తులు దొంగతనం చేస్తుండగా పోలీసు వారు పట్టుకొని పెబ్బేర్ పోలీస్ స్టేషన్ నందు అప్ప చెప్పినారు . డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రాములు నాయక్ కానిస్టేబుల్ రవి కుమార్ హెంగార్డ్స్ కరుణాకర్ గౌడ్ డ్రైవర్ మహేష్ లను ఎస్పీ శాలువాతో సత్కరించి అభినందించడం జరిగినది. అట్టి ఇద్దరి వ్యక్తులను పోలీస్స్టేషన్కు తీసుకొని వచ్చి విచారించగా వారు మేము షాపుల యొక్క దొంగతనాలు చేయడం కని పెబ్బేరుకు వచ్చినామని తెలిపారు. వారు దొంగతనం చేయడానికి ఉపయోగించినటువంటి ఒక ఇనుప రాడును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది. అందులో భాగంగానే ఎస్పై ఆదేశాల మేరకు విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పోలీసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, వనపర్తి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని, అర్ఐలు అప్పలనాయుడు , శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు నగదు బహూకరణ

టీ మీడియా, ఆగస్టు 13, గోదావరిఖని ప్రతినిధి:

ఎయిడ్స్ నియంత్రణ,నిర్మూలన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు నగదు బహూకరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జింక మల్లేష్ తెలిపారు. గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి హెచ్ఐవి, ఎయిడ్స్, ఐసిటిసి కౌన్సిలర్ శంకర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి అవగాహనపై విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. ఇందులో ప్రథమ బహుమతి నవ్య రూ.1000, ద్వితీయ బహుమతి లక్ష్మీ సహస్ర రూ.750, తృతీయ బహుమతి వైష్ణవి రూ.500 బహుమతి పొందారు. ఈ కార్యక్రమంలో డిటిఎస్ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న
స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో
పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల
ఇంచార్జీలు , విలేకరులు కావలెను.
విలేకరులు కావలెను.
Regd. No. 100/20
T MEDIA
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365

ఫుల్ హ్యాపీ పెద్ద ఎత్తున పెట్టుబడులు

అమెరికా, కొరియా పర్యటనల విజయవంతంపై సంతోషం

నేడు హైదరాబాద్ కురేవంత్ రెడ్డి బృందం

మీడియా,ఆగస్ట్ 13,హైదరాబాద్:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన మంగళవారంతో ముగిసింది. దక్షిణ కొరియాలో ఉన్న ఆయనఅక్కడ నుంచి బయలు దేరి నేడు హైదరాబాద్ రానున్నారు. కాగా, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా నుంచి పలువురు పారిశ్రామికవేత్తలు, పరిశ్రమలను ఆకర్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతమైంది. మూడు రోజుల క్రితం అమెరికా పర్యటన ముగించుకుని కొరియా చేరుకున్న సీఎం రేవంత్ బృందం అక్కడ జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంది.

పవర్‌పాయింట్ ప్రజెంటేసన్

తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఈ సందర్భంగా సీఎం వివరించారు. సీఎంతో టీ ,పాటు మంత్రి శ్రీధర్ బాబు, ఖైరతాబాద్ డీసీసీ చీఫ్ రోహిణ్ రెడ్డి ప్రస్తుతం దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఇక.. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో దక్షిణ కొరియా నుంచి పెట్టుబడులు రాబట్టుకున్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులు తెలిపారు.

పలు కంపెనీలతో చర్చలు..

ఇక.. మంగళవారం కూడా కొరియాలోని వివిధ కంపెనీలు , వివిధ వ్యాపార, వాణిజ్య సంఘాల ప్రతినిధులతో సీఎం బృందం చర్చలు జరిపింది. కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ చైర్మన్ క్యాక్ సంగ్, వైస్ చైర్మన్ సోయోంగ్ జూతో సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ప్రముఖ ఆటోమోటివ్ కంపెనీ హ్యుందాయ్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. మెగా పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. భారత్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (హెచ్ఎంఐఈ) ద్వారా మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన పెట్టుబడులు పెడతామని కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డి బృందానికి తెలిపారు. కాగా నేటి ఉదయం రేవంత్ టీమ్ ఫ్యూచర్ హ్యాంగింగ్ ప్రాజెక్ట్ హెడ్ క్వార్టర్స్ వెళ్లింది.. అక్కడ వారికి తెలంగాణలో పెట్టుబడుల అవకాశాల గురించి వివరించింది.. వారి నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు రేవంత్ టీమ్ ప్రకటించింది.

ఎఐసిసి సమావేశం..

- వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై చర్చ
- ప్రకృతి వైపరీత్యాల గురించి చర్చించాము

టీ మీడియా, ఆగస్టు 13,న్యూఢిల్లీ :

దేశ రాజధాని ఢిల్లీలో ఎఐసిసి సమావేశం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలకాంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు, పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంస్థాగత వ్యవహారాలు, వచ్చే అసెంబ్లీ ఎన్నికలు సంసిద్ధతపై చర్చించినట్లు తెలుస్తోంది. వీటితోపాటుగా వివిధ జాతీయ అంశాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఎన్నికల సన్నద్ధత కోసం సంస్థాగత విషయాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై చర్చించడానికి మేము ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల సమావేశాన్ని ఏర్పాటు చేశాము. సెబీ సంస్థకి, అదానీ గ్రూప్ సంస్థల మధ్య ఉన్న అక్రమ ఆర్థిక సంబంధం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. దీనిపై సమగ్ర దర్యాప్తు అవసరం. ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపితే స్టాక్ మార్కెట్లో చిన్న పెట్టుబడిదారుల డబ్బు ప్రమాదంలో పడదు. సెబీ ఛైర్‌పర్సన్ తన పదవికి రాజీనామా చేయాలి. దీనికి సంబంధించి జెపిసిని ఏర్పాటు చేయాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము' అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు'నిరుద్యోగం, నియంత్రణలేని ద్రవ్యోల్బణం, గృహ పొదుపు క్షీణత వంటి ముఖ్యమైన సమస్యలపైన మేము దృష్టి సారించాము. మోడీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలను ద్రోహం చేసింది. మోడీ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడిని కొనసాగిస్తోంది. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనేది ప్రజల డిమాండ్.' అని ఖర్గే తన పోస్టులో పేర్కొన్నారు.

ఎంఎస్‌పికి చట్టపరమైన హామీ, అగ్నిపథ్ పథకం రద్దు కోసం కాంగ్రెస్ పోరాడుతుంది. ఇటీవల కాలంలో రైల్లు పట్టాలు తప్పడం ఆనవాయితీగా మారింది. దీంతో కోట్లాది మంది ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నారు. ప్రకృతి విపత్తుల వల్ల మౌలిక సదుపాయాలు దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. ప్రకృతి విపత్తుల సమస్యలపై కాంగ్రెస్ జాతీయ కార్యాచరణ రూపొందించి, దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనుందని ఖర్గే చెప్పారు.సమావేశం అనంతరం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ.. 'కులగణన చేపట్టాలని ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాము. వయనాడ్ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఇప్పటికే మేము డిమాండ్ చేశాం. ఉత్తరాఖండ్, హిమాచల్, ఈశాన్య రాష్ట్రాలలోని ఇతర ప్రాంతాలలో సంభవించిన ప్రకృతి వైపరీత్యాల గురించి మేము ఏఐసిసి సమావేశంలో చర్చించాము. బంగ్లాదేశ్‌కు సమస్యకు సంబంధించి, మతపరమైన మైనార్టీలు వారి ప్రార్థనా స్